GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
ఈపేపర్, www.tmedia.net.in | యూట్యూబ్ ఫేస్‌బుక్ ఎక్స్ ఇన్‌స్టాగ్రామ్
వార్తలు | వీడియోలు | ఫోటోలు | ఇంటర్వ్యూలు | ప్రజా సమస్యలు | ప్రత్యేక కథనాలు | విశ్లేషణలు
మంగళవారం 06/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా

⏭ ఒక్కో ఉద్యోగికి

రూ.1,10,250 బోనస్

టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో :
దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్?ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్? రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత



అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు.

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు



⏭ ఫారం 6లో మార్పులను

ఆమోదించలేదని స్పష్టం

టీ మీడియా, అక్టోబర్ 5, ఢిల్లీ బ్యూరో :
ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా లేదా మెజారిటీ సభ్యుల ఆమోదంతోనే ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు ఎల్లప్పుడూ చట్టప్రకారం నడుచుకోవాలని హితవుపలికింది. ఫారం 6లో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఎన్నికల సంఘంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ వ్యవహారంపై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను సస్పెండ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది. అలాగే సీఈసీ, ఈసీలకు చట్టపరంగా ఇచ్చిన ప్రాసిక్యూషన్ మినహాయింపు చెల్లుబాటుపై కూడా విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎన్నికల సంఘం తీసుకున్న ఏ నిర్ణయమైనా చట్టవిరుద్ధమని తేలితే దాన్ని తక్షణమే రద్దు చేస్తామని తేల్చిచెప్పింది. అయితే ఈసీ తీసుకున్న నిర్ణయాలను (మిగతా 2లో)

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు

సీఎం చంద్రబాబు



టీ మీడియా, అక్టోబర్ 5, అమరావతి బ్యూరో :
గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తామని, ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0– అమరజీవి జలధార' పథకానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు.
200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి
"గోదావరి–కావేరి నదుల అనుసంధానం నా కోరిక. కరవు పరిస్థితుల్లో 200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. గోదావరి–కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు. రానున్న రెండేళ్లలో రూ.30వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు తాగునీరు ఇస్తాం. గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. కరవు పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రచించాం. రాయలసీమ దశ, దిశ మార్చిన ప్రభుత్వం ఎన్డీయే. ఈ ప్రాంతానికి రెండేళ్లలో రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. వైఎస్సార్సీపీ హయాంలో రాయలసీమకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.
వివేకా హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది. వివేకా హత్యపై జగన్ సమాధానం చెప్పాలి. మద్యం కుంభకోణంలోనూ అన్ని వేళ్లూ ఆయన వైపే చూపిస్తున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన గ్రూప్–1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి. ఉచిత ఇసుక ప్రజల హక్కు అక్రమాలు జరిగితే ఎవరినీ వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.
పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి : "పల్లెపండుగ 3.0తో రూ.11,085 కోట్లతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు. రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు, పంటకుంటల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ప్రతి పేదవాడికి సొంతింటి కల సాకారానికి తీవ్రంగా కృషి చేస్తున్నాం. మదనపల్లెలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టాం. శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సహకారంతో 3 లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టాం. మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణానికి శివరాజ్‌సింగ్ చౌహాన్ సానుకూలంగా (మిగతా 2లో)


బోగస్ ఫారం–7లపై చర్యలు తీసుకోండి



⏭ సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం

టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో :
బోగస్ ఫారం–7లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ఓట్ల తొలగింపు కోసం కొన్నిచోట్ల భారీగా బోగస్ ఫారం–7 ఇచ్చినట్లు సమాచారం. తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
సీఈవో కాంగ్రెస్ ఎన్నికల విభాగం ఫిర్యాదు
సర్?లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్? ఫారం–7 పత్రాలు లభించాయి. హైదరాబాద్? పరిధిలోని ముషీరాబాద్? నియోజకవర్గంలోని పోలింగ్? బూత్? పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్?రెడ్డికి కాంగ్రెస్? పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.
తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి
హైదరాబాద్? బహదూర్?పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? ఫారం–7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్? నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది.
ఫారం–6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం–8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం–7ను వినియోగించుకోవాల్సి (మిగతా 2లో)

పేరుకు ప్రపంచ స్థాయి వసతులు



⏭ విద్యార్థులకు మాత్రం

భద్రత కరవు!

టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో :
ప్రతిష్ఠాత్మక పాఠశాలలో చదువుకోవాలన్న పేద గిరిజన విద్యార్థుల ఆశలు అడియాశలు అవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఏటా రూ.కోట్లు కేటాయిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రైవేట్ నిర్వాహకుల నిర్వాకం విద్యార్థుల భద్రతకే ఎసరు తెస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనం.
వసతి గృహాల్లో సదుపాయాలు కరవు
హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అంటే అత్యుత్తమ ప్రమాణాలు, ప్రపంచ స్థాయి విద్యా వసతులకు నిలయంగా చెప్పుకుంటారు. అయితే ఏటా తెలంగాణ వ్యాప్తంగా ప్రతిభ చూపిన 20 మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. వారికి హైదరాబాద్?లోని రామంతాపూర్, బేగంపేట్ హెచ్?పీఎస్?లలో ప్రభుత్వం ప్రవేశం కల్పిస్తోంది. ప్రస్తుతం ఆ రెండు శాఖల్లో దాదాపు 40 మందికి పైగా గిరిజన (మిగతా 2లో)

4 నెలల క్రితం కిలో రూ.50



⏭ ఇప్పుడు రూ.80పైనే

⏭ 'సన్న బియ్యం' పేరుతో ఎందాకే?

టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో :
ఓవైపు ఎండల తీవ్రత పెరుగుతుండగా, ఇంకోవైపు సన్న బియ్యం ధరలకు రెక్కలొస్తున్నాయి. 4 నెలల క్రితం వరకు కిలో బియ్యం ధర రూ.50 నుంచి రూ.55 మధ్య ఉండేది. ప్రస్తుతం ఏకంగా రూ.65 నుంచి రూ.83 వరకు చేరింది. తక్కువ నాణ్యత ఉన్న సన్నబియ్యం సైతం రూ.60కి పైనే ఉంటోంది. ఈ క్రమంలోనే నూకల ధరలూ పెరగడం గమనార్హం. గతంలో వీటి ధర కిలో రూ.20 ఉండగా, ప్రస్తుతం రూ.30కి చేరింది.
4 నెలల్లోనే 25 శాతం పెరిగుదల
సన్నబియ్యం ధరలు 4 నెలల్లోనే 25 శాతం వరకు పెరిగాయి. (మిగతా 2లో)

పోలీసుల వల్లే వ్యాపారవేత్త హత్య



⏭ మార్వాడీల ఆందోళన

టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో:
హైదరాబాద్?లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యాపారవేత్త (మిగతా2లో)

4 నెలల క్రితం కిలో రూ.50

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ప్రముఖ రకాల 25 కేజీల బస్తా ధరలను పరిశీలిస్తే సగటున కిలోకు జేఎస్?ఆర్? ప్రీమియం-కోలం రూ.83.50, జేఎస్?ఆర్? రా రైస్? ధర రూ.74.85, లలిత సోనామసూరి రూ.71.33, కర్నూలు సోనా మసూరి రూ.70, హెచ్?ఎంటీ రా రైస్? రూ.69గా ఉంది. కిరాణా షాపుల్లో హెచ్?ఎంటీ రా రైస్? ధర రూ.78 చొప్పున విక్రయిస్తున్నారు. పక్షం రోజుల కిందట వీటి ధర రూ.70గా ఉండేది.

ఎల్?నినో ప్రభావంతో వర్షాకాలంలో ధాన్యం దిగుబడి అంచనాల మేరకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు యాసంగి సాగు గుబులు పుట్టిస్తోంది. గత ఏడాది రాష్ట్రంలో 92.17 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. అయితే ఈసారి ఎల్?నినో ప్రభావంతో 78.23 లక్షల ఎకరాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సన్నాల ధరలపై దీని ప్రభావం మరింతగా ఉండనుంది.

ఇతర రాష్ట్రాలకు ఎగుమతి

రాష్ట్రంలో సాగవుతున్న సన్న ధాన్యం నాణ్యమైనవి. ఈ నేపథ్యంలోనే మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల్లో సైతం వీటికి మంచి డిమాండ్ ఉంది. సన్నాలు ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్?, ఖమ్మం జిల్లాల్లో ఎక్కువగా సాగవుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో కోతలు మొదలవ్వగానే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్? రాష్ట్రాల వ్యాపారులు వచ్చి ధాన్యాన్ని కొనేస్తున్నారు. దేశంలోని ముంబయి, బెంగళూరు, చెన్నై వంటి మహా నగరాలకు వీటిని భారీ మొత్తంలో తరలిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో బియ్యం లభ్యత తగ్గుతోంది.

మిల్లర్ల 'క్యాష్ అండ్ క్యారీ' షరతు

గతంలో రైస్ మిల్లర్లు వ్యాపారులకు సరఫరా చేసిన బియ్యం డబ్బులను చెల్లించేందుకు 2 నెలల గడువిచ్చేవారు. అయితే ఇప్పుడు మాత్రం నగదు చెల్లించాకే బియ్యం ఇస్తామంటున్నారు. ఈ కారణంతో రిటైల్? షాపుల యజమానులు సైతం మరికొంత ధర పెంచేస్తున్నారు.

మార్కెట్?లో సన్నాల లభ్యత తగ్గుముఖం

పౌర సరఫరాల సంస్థ గత ఖరీఫ్?లో 72 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. దీనిలో కేవలం 5 లక్షల టన్నులే మిగులుగా గుర్తించారు. ఈ పరిణామంతో మార్కెట్?లో సన్నాల లభ్యత తగ్గుముఖం పట్టింది. ఇది పరోక్షంగా బియ్యం ధరలు పెరిగేందుకు కారణమైందని బియ్యం ఎగుమతిదారులు చెబుతున్నారు.

పలువురు మిల్లర్ల అక్రమాలు

ప్రభుత్వం సీఎంఆర్? కోసం ఇచ్చే సన్న ధాన్యంతో పలువురు మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. కొందరు నేరుగా వడ్లను, మరికొందరు బియ్యాన్ని అమ్మేస్తున్నారు. విజిలెన్స్?, ఎన్?ఫోర్స్?మెంట్? బృందాలు ఇటీవల చేస్తున్న తనిఖీల్లో సుమారు రూ.2,000 కోట్ల విలువైన ధాన్యం మాయమైన విషయం వెల్లడైంది.

దీనితో పాటు కొందరు మిల్లర్లు ప్రభుత్వం ఇచ్చిన మేలు రకం ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు అమ్మేసి, నాణ్యత తక్కువగా ఉన్న సన్న ధాన్యంతో వాటిని భర్తీ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరికొందరు రేషన్ బియ్యాన్ని దళారుల ద్వారా మిల్లులకు తెప్పించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడుతోంది.

ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు

ఇతర రాష్ట్రాల వ్యాపారులు చేస్తున్న సన్న ధాన్యం సేకరణను వీలైనంత వరకు అడ్డుకోవాలి.

బియ్యం అక్రమ నిల్వలపై ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు నిర్వహించాలి.

బియ్యం దుకాణాల్లోనూ భారీగా నిల్వలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

రైతులు, దళారుల నుంచి నేరుగా ధాన్యాన్ని కొంటూ బియ్యంతో పెద్ద మొత్తంలో వ్యాపారాలు సాగిస్తున్న మిల్లర్లను కట్టడి చేయాలి.అదనపు కేటాయింపులు చేస్తే స్థలం సర్దుబాటు పేరిట ఇప్పటికే ఉన్న ధాన్యాన్ని విక్రయించడం వంటి అక్రమాలకు ఆస్కారం లభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కేటాయింపుల విషయంలో మిల్లుల సామర్థ్యం, ప్రస్తుతమున్న ఖాళీని దృష్టిలో ఉంచుకోవాలి.

పోలీసుల వల్లే వ్యాపారవేత్త హత్య

(మొదటి పేజీ తరువాయి)

హత్య తీవ్ర కలకలం రేపుతోంది. వ్యాపార లావాదేవీల కోసం ఇంట్లో నుంచి రూ.10 లక్షల నగదుతో బయలుదేరిన వ్యక్తి మేడ్చల్ సమీపంలోని ఓ చెరువు కట్ట వద్ద విగతజీవిగా మారాడు. డబ్బు కోసమే దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే పోలీసుల నిర్లక్ష్యం, సాంకేతిక సమాచారం సేకరించడంలో జరిగిన జాప్యం వల్లే ఈ హత్య జరిగిందని ఆరోపిస్తూ మార్వాడీ సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. తాజాగా సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా మారాయి.

పేట్ బషీరాబాద్ పీఎస్‌కు కేసు బదిలీ

గుండ్లపోచంపల్లిలో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త నేమారం చౌదరి (55) అనుమానాస్పద రీతిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మురహరి చెరువు కట్ట వద్ద ఆయన మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గత రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి వ్యాపార లావాదేవీల రూ.10 లక్షల నగదు తీసుకుని బయలుదేరిన ఆయన ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఈ నెల 3వ తేదీన పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని గాలింపు చేపట్టిన పోలీసులకు చివరికి ఆయన విగతజీవిగా కనిపించడం స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. మొదట మేడ్చల్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదైన పేట్ బషీరాబాద్ పీఎస్‌కు కేసును బదిలీ చేశారు.

కఠినంగా శిక్షించాలి

మరోవైపు నేమారం చౌదరి హత్యకు పోలీసుల నిర్లక్ష్యమే కారణమంటూ మార్వాడీ సంఘం నాయకులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట ఖైతాయించి ఆందోళనకు దిగారు. చౌదరి అదృశ్యమైన రోజే తాము ఫిర్యాదు చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని వారు మండిపడుతున్నారు. ముఖ్యంగా కాల్ డేటా రికార్డ్-సీడీఆర్ తీయడంలో పోలీసులు సుమారు 20 గంటలకు పైగా తీవ్ర జాప్యం చేశారని, ఆ సాంకేతిక సమాచారం త్వరగా వచ్చి ఉంటే చౌదరి ప్రాణాలతో దక్కేవాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో ఎంతో మంచి వ్యక్తిగా పేరున్న చౌదరిని హతమార్చిన నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాలల్లో అల్పాహార పథకం

టీ మీడియా ,అక్టోబర్ 5 ,చిన్న చింతకుంట:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించేందుకు, విద్యా ప్రమాణాలను పెంపొందించే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అల్పాహార పథకాన్ని చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 29 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అల్పాహారం పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.విద్యార్థులకు ఉదయమే పౌష్టికాహారం అందించడం ద్వారా వారు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేలా ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు ఉదయం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు రావడం వల్ల ఆకలి, నీరసం కారణంగా చదువుపై ప్రభావం పడే అవకాశం ఉందని, దీనిని అధిగమించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఆకలిని నివారించడం,




పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడటం, పాఠశాల హాజరును పెంచడం, డ్రాప్‌అవుట్‌లను తగ్గించడం, విద్యార్థుల ఏకాగ్రత , విద్యా ,ప్రతిభను మెరుగుపరచడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ అల్పాహార పథకం వర్తిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం సంవత్సరానికి 540 కోట్ల రూపాయలు, పాల సరఫరా కోసం మరో 180 కోట్లు మొత్తంగా ఈ పథకం కోసం ప్రభుత్వం ఏటా 720 కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు హాజరై అల్పాహారం, మధ్యాహ్న భోజనం తీసుకుంటూ విద్యలో రాణించాలని ఎమ్మెల్యే జియంఆర్ సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూరాల ఎడమ కాలువకు నీరు వదలాలి

టీ మీడియా ,అక్టోబర్ 5 ,ఆత్మకూర్:

వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి పరిస్థితులు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి , అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి జూరాల అయ్యాకట్టు రైతులకు ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న వారం బంది పంటలకు సరిపోదు అని, ఈ నిర్ణయం ను వెన్నక్కి తీసుకొని వెంటనే 4 రోజులపాటు నీళ్ళు వదిలి 4 రోజులు బంద్ పెట్టాలని లేదంటే పంటలు ఎండిపోయి రైతులు చాలా నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తది అని, ఇప్పటికైనా నిర్ణయంను మర్చి రైతులకు మేలు చేసే పనులు చేయాలనీ తెలియచేసారు, ముందు జూరాల ఆయకట్టు రైతులకు మాత్రమే నీళ్ళు ఇవ్వాలని సూపర్ కెనాల్ లో నీళ్ళు వదలకూడదని



సూచించారు. నిర్ణయం మార్చకుంటే కచ్చితంగా రైతుల తరపున మద్దతుగా కార్యాచరణ ఉంటది అని తెలియచేసారు.. ఇట్టి కార్యక్రమం లో ఆత్మకూరు మండల రైతులు, బి. ఆర్. ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. రూ.30,156 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకు శ్రీకారం చుట్టాం. ప్రజలు మెచ్చే పరిపాలన చేస్తాం, అందరి ఆశలు నెరవేరుస్తాం. ప్రతి వ్యక్తికి ఇంటి జాగా ఉండాలి, సొంత అడ్రస్ ఉండాలి. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. చదువు పూర్తికాగానే పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

తాత్కాలికంగా నిలిపివేసేందుకు సుప్రీం నిరాకరించింది.

ఫారం 6లో మార్పులను ఆమోదించలేదు

మరోవైపు కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం (ఈసీ) ఉపయోగించే ఫారం 6లో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు సోమవారం వెల్లడించింది. 2025లో ఈ ఫారంలో ప్రవేశపెట్టిన అనుబంధ పత్రంపై చెలరేగిన వివాదం నేపథ్యంలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే సెప్టెంబర్ 28న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎన్నికల సంఘం ఈ వివాదంపై స్పందిస్తూ ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించినట్లు తెలిపింది. "ఎస్ఐఆర్ కోసం ఫారం 6కు జతచేసిన డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఎస్ఐఆర్ లేని కాలానికి, నిబంధనల (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ నిబంధనలు 1960) ప్రకారం వర్తించే ఫారాలను ఉపయోగిస్తాం." అని పేర్కొంది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్?, జస్టిస్? జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందు, సీనియర్? న్యాయవాది వికాస్ సింగ్? వాదనలు వినిపించారు. ఆయన వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఈసీకి, కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. "ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో తీసుకోవాలని, అన్ని నిర్ణయాలు ఈ విధంగానే తీసుకున్నారని తాము భావిస్తున్నట్లు" ధర్మాసనం పేర్కొంది.

పట్నాకు చెందిన రాకేశ్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టులో ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. ఎన్నికల సంఘానికి చెందిన అన్ని అధికారాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్? వ్యక్తిగతంగా వినియోగిస్తున్నారా, లేదా అనేది నిర్ధరించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఒక వేళ సీఈసీ ఏకాభిప్రాయం లేదా మెజారిటీతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుంటే, వాటిని అనధికారికమైనవిగా ప్రకటించాలని, ఆయనపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే "ఈ కేసు తుది విచారణ జరిగే వరకు జ్ఞానేశ్ కుమార్ సీఈసీ విధులు చేపట్టరాదని ఆదేశించాలి. ఈ సమయంలో కమిషన్? కార్యకలాపాలు ఎన్నికల కమిషనర్లు సుఖ్?బీర్? సింగ్?, వివేక్? జోషిల ఏకగ్రీవ నిర్ణయం ద్వారా జరగాలి. ప్రధాన ఎన్నికల కమిషనర్? పదవికి ఎవరినైనా నియమించాలంటే, గౌరవనీయ భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన ఒక కమిటీ సిఫారసు మేరకే అది జరగాలని ఆదేశించాలి" అని పిటిషనర్? పేర్కొన్నారు.

సీఈసీ ద్రోహం చేశారు!

సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసు విషయమై కేంద్రానికి, ఈసీకి నోటీసు జారీ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జ్ఞానేశ్?కుమార్?పై తీవ్ర విమర్శలు చేసింది. ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షాల ఆదేశాలతో రాజ్యాంగానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించింది

బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

29 వేల దరఖాస్తులు

ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం-7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్?వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్?వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్? పారాలను తీసుకోరు. ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్? హైదరాబాద్? పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్? నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారులో తెలంగాణలో ఇప్పటి వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి. దీంతో తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశించారు.

పేరుకు ప్రపంచ స్థాయి వసతులు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు ఉన్నారు. పేద విద్యార్థుల కలల సౌధంగా మారాల్సిన ఆ పథకం అధికారుల నిర్లక్ష్యం, ప్రైవేట్ ఏజెన్సీల దందా వల్ల వసతి గృహాల్లో సరైన సదుపాయాలు, రక్షణ లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పదే పదే ఫిర్యాదులు చేస్తున్నా, అధికారుల నుంచి ఎలాంటి స్పందనా లేదని వాపోతున్నారు.

పర్యవేక్షణ పూర్తిగా కొరవడటంతో

ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షితమైన వసతి కల్పించాల్సి ఉంది. అయితే రామంతాపూర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌కు అధికారులు నిర్వహణ బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకున్నారు. పర్యవేక్షణ పూర్తిగా కొరవడటంతో నిర్వాహకులు విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ ఫలాలను పక్కనబెట్టి తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.

నిధుల కొరతతో బస్సు రద్దు

హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం ఉండటం లేదని విద్యార్థులు చెబుతున్నారు. రోజూ నాణ్యత లేని వంటకాలు తింటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ నుంచి పాఠశాలకు వెళ్లేందుకు గతంలో బస్సు సౌకర్యం ఉండేదని, నిధుల కొరతతో ఆ బస్సును రద్దు చేశారని చెబుతున్నారు. ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ క్యాబ్‌లు, ర్యాపిడో సర్వీసులు వాడుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. చిన్న పిల్లలు, పదో తరగతి విద్యార్థినులను గుర్తుతెలియని వాహనాల్లో పాఠశాలకు పంపిస్తుండటంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులు మంజూరు కాకపోవడంతో అవస్థలు

మరోవైపు ఆరు నెలలుగా బిల్లులు మంజూరు కాకపోవడంతో సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని నిర్వాహకులు చెబుతున్నారు. విద్యార్థులకు రవాణాతో పాటు మిగిలిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

విద్యార్థిని స్పర్శ

● రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపిక

టీ మీడియా, అక్టోబర్ 5, ఆత్మకూరు :

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన విద్యార్థిని స్పర్శ రాష్ట్ర స్థాయి అండర్--19 బాలికల వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం రంగారెడ్డిగూడ గ్రామంలో నిర్వహించిన అండర్--19 బాలికల వాలీబాల్ సెలెక్షన్స్‌లో స్పర్శ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆమె ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారుఈ నెల 9, 10, 11 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో స్పర్శ పాల్గొననున్నారు.ఈ సందర్భంగా స్పర్శను, ఆమె తల్లిదండ్రులను, కోచ్‌ను పలువురు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ స్పర్శ అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



సమస్యల మళ్లింపుకే ఆస్తుల ఆరోపణలు

⏭ ప్రజల పాత్ర లేని దిశగా ప్రజాస్వామ్యం

⏭ సిపిఎం నేత తమ్మినేని

టీ మీడియా, అక్టోబర్ 5, ఖమ్మం:

రాష్ట్రంలో అధికార, విపక్ష నేతలు వాడుతున్న బజారు భాష రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గౌరవనీయ భాష ప్రయోగించకుండా నీచ పదజాలం రాజకీయాల్లో సరైంది కాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించుకే భూ కబ్జాలు, ఆక్రమణల వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం టియుడబ్ల్యూజె (ఐజేయు) ఆధ్వర్యంలో తమ్మినేనితో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ నేతల భాష ఆక్షేపణీయమని ఈ భాష సరైంది కాదన్నారు. విమర్శించడానికి ఈ పద్ధతి తగదని ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్లకు సూచించారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య భూ ఆక్రమణలు, అక్రమ సంపాదనలకు సంబంధించి పరస్పర విమర్శల పర్వం సాగుతుందని కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే పథకం ప్రకారం రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాపాలు చేయడంలో రెండు పార్టీలు సమానమేనని రేవంత్రెడ్డి కుటుంబ సభ్యుల భూ వ్యవహారాలకు సంబంధించి బిఆర్ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం



అవుతుండగా అధికారం చేతిలో ఉన్న కాంగ్రెస్ కూడా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తుందని ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ భూ ఆక్రమణలపై బిఆర్ఎస్ కార్యాచరణ చేపట్టదని బిఆర్ఎస్ భూ ఆక్రమణలపై అధికార పార్టీ చర్యలకు పూనుకోదని ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకని తమ్మినేని ప్రశ్నించారు. హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ వల్ల కార్యాచరణ లేని బిఆర్ఎస్ వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారతదేశంలో ప్రజల పాత్ర క్రమేపి తగ్గిపోతుందన్నారు. ఒకప్పుడు రిగ్గింగులు, ఓట్ల కొనుగోలు, ఇప్పుడు గెలిచిన అభ్యర్థులను కొనుగోలు చేయడం ఏకంగా ఓటింగ్ మిషన్ల ద్వారా ఓట్లను సానుకూలంగా వేయించుకునే పద్ధతికి తెరలేపారన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో బిజెపి 2024లోనే సఫలీకృతమైనట్లు అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పాలన సాగడం లేదని ప్రజల విమర్శకు కనీసం సమాధానం చెప్పే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. ఎవరైనా విమర్శిస్తే దేశ ద్రోహులుగా ముద్రిస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఎంపికే తప్పని పద్ధతి ప్రకారం జరగని ఎన్నికల కమిషన్ ఎంపికతో అధికారానికి ఎన్నికల కమిషనర్ దాసోహం అన్నారని ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని తమ్మినేని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పెత్తనం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆ క్రమంలోనే దిమాగినక్సల్స్ పదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నక్సల్స్ పేరుతో అడవుల్లోని సాయుధులను హతమార్చినట్లు ఆలోచించగలిగి సమాజం కోసం పనిచేసే వారిని దిమాగి నక్సల్స్ పేరుతో హతమారుస్తారా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపి గ్రాఫ్ పడిపోతుందని 2014లో సంక్షేమం, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వచ్చిన బిజెపి 2024 నాటికి మతాన్ని ఎజెండాగా చేసిందని బిజెపి కేవలం టిడిపి, ఇతర మిత్ర పక్షాల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగిందన్నారు. అమెరికాకు మోడీ దాసోహం అంటుండగా అమెరికాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అక్కడి ప్రజలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారని తమ్మినేని తెలిపారు. భారతదేశంలో అవినీతి వ్యవస్థీకృతమవుతుందని ఆయన తెలిపారు. వ్యవస్థీకృతమైన అవినీతి పేద, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టాన్ని, కష్టాలను తెచ్చిపెడుతుందన్నారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టించేందుకే విపక్షంపై ఆరోపణలు చేసి రాద్దాంతం చేస్తుందని చివరకు ఏమి తేల్చలేని స్థితికి దిగజారుతుందన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ కూడా ప్రకటనలకే పరిమితం అవుతుంది తప్ప కార్యాచరణ ప్రకటించడం లేదన్నారు. రాష్ట్రంలో మూడో ఫ్రంట్కు అవకాశం లేదని తమ్మినేని తెలిపారు. కమ్యూనిస్టుల సమీకరణ శక్తి తగ్గుతుందన్న ప్రశ్నకు తమ్మినేని సమాధానం ఇస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో వచ్చిన మార్పులు కొంత కారణమని కానీ ప్రజల సమస్యలపై నిరంతర ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు. ఎన్నికల ఫలితాలపై తమ్మినేని మాట్లాడుతూ బలమైన ఎజెండాతో ఎన్నికల్లోకి వెళ్తున్న బూర్జువా పార్టీల ఆర్థిక, వ్యవహారాలు ఎన్నికల సంఘం వ్యవహార శైలితో ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. కాంగ్రెస్తో 2024లో పొత్తు చెడిపోవడానికి పాలేరు కారణం కాదని తమ్మినేని స్పష్టం చేశారు. రెండు పార్టీల మధ్య సరైన అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను కదిలించడం ద్వారా ప్రజా ఉద్యమ నిర్మాణానికి సిపిఎం ప్రాధాన్యతనిస్తుందన్నారు. వామపక్షాల ఐక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఐక్య కార్యాచరణ లేకుండా ఐక్యత సాధ్యం కాదని సిపిఐ, సిపిఎంల మధ్య పార్టీ కార్యక్రమంలోనే తేడా ఉందని దాని సరిచేసుకుంటేనే ఐక్యత సాధ్యమవుతుందన్నారు. విలీనానికి సిపిఎం వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో వ్యవహరిస్తుందని ఇండియా కూటమిలో ఉన్న పార్టీలను సైతం ఓడించేందుకు ప్రయత్నిస్తుందని అదే విషయం కేరళలో స్పష్టమైందన్నారు. జన్న ఉద్యమం అంతకు ముందు రైతు ఉద్యమం ఈ దేశంలో ఇటీవల కాలంలో అపూర్వ విజయాలు సాధించాయని రైతు ఉద్యమం నల్ల చట్టాలను రద్దు చేయించగలిగితే జనీ ధర్మేంద్ర ప్రధాన ను రాజీనామా చేయించిందని ఇప్పుడు ఎన్నికల కమిషనర్ కూడా రాజీనామా చేయాలని లేని పక్షంలో జనీతో పాటు వామపక్షాలు, కలిసి వచ్చే శక్తులను కలుపుకుని ఉద్యమిస్తాయన్నారు. జనీ డిమాండ్లు కమ్యూనిస్టుల డిమాండ్లనని ఆయన తెలిపారు. సిపిఎం నాయకుని హత్యకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి నియోజక వర్గంలో జరిగినప్పుడు ఎవరు హత్య చేశారో తేల్చాల్సిన బాధ్యత ఆయనకే ఉందని హంతకులను అరెస్టు చేయండి అంటూ ఇప్పటికే సిపిఎం పలు ఆందోళనలు చేపట్టిందని ఒక ప్రశ్నకు సమాధానంగా తమ్మినేని తెలిపారు. ఒకరిద్దరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారశైలి కారణంగానే ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక స్థానం ఏకగ్రీవమైందని అది పార్టీ నిర్ణయం కాదన్నారు. ఖమ్మం జర్నలిస్టులు తమ్మినేనిని శాలువతో సత్కరించారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్



⏭ 12 సంవత్సరాలు పూర్తి

టీ మీడియా, అక్టోబర్ 5 ,ఆత్మకూరు:

తెలంగాణ ఆడబిడ్డలకు ఆసరాగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రవేశపెట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో ఆత్మకూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఆత్మకూరు మున్సిపాలిల్ మండల బి.ఆర్. ఎస్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల రోజు నీళ్లే చారు అన్నం

టీ మీడియా ,అక్టోబర్ 5 ,అమరచింత:

కస్తూర్బా గాంధీ పాఠశాలలకు విద్యసంస్థలకు సరైన రేషన్ పౌష్టికాహార సరుకులు అందించక పోతుందని ఎన్నో ఉచిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం విద్యార్థులకు మూడు పూటల పోస్టికాహారం పెట్టలేకపోతుందని ఈ సందర్భంగా విమర్శించారు అమరచింత మండలంలో పామిరెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో గత కొన్ని రోజులుగా మూడు పూటలా నీళ్ల చారు తోనే సరిపెడుతున్నారని దీని వల్ల నూట్రిషన్ ప్రోటీన్ల ప్రాబ్లంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారని సమాచారం తెలుసుకొని కస్తూరిబా పాఠశాలను వెళ్లి ఆందోళన చేపట్టారు . ఈ విషయంపై ఎస్ ఓ స్పందిస్తూ మాకు సరైన సమయంలో రేషన్ సిలిండర్లు అందకనే కొన్ని రోజులుగా అన్నంతో సరిపెడుతున్నామని ఎస్ ఓ నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడంతో ఎంఈఓ కి వినతిపత్రం ఇచ్చి వెంటనే ప్రభుత్వం సరైన సరుకులు రేషన్ అందించి విద్యార్థులను ఆదుకోవాలని అదేవిధంగా వారికి నాణ్యమైన



విద్య నాణ్యమైన భోజనం పెట్టాలని ఈ అధ్యక్షులు మంగ లావణ్య అఖిల భారతీయ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ విద్యార్థి పరిషత్ నాయకులు రాజేష్, సాయి , కార్యక్రమంలో అమరచింత బిజెపి పట్టణ ఉదయ్ గౌడ్ పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన జిల్లా వైద్యాధికారి



టీ మీడియా, అక్టోబర్ 5, రంగారెడ్డి :

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన ఘటన హైదరాబాద్లో కలకలం రేపింది. రాజేంద్రనగర్ శివరాంపల్లిలోని కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.ఎల్బీనగర్లో లైసెన్స్ లేదనే కారణంతో మూసివేసిన ఓ ఫిజియోథెరపీ ఆసుపత్రిని తిరిగి తెరవడానికి అనుమతి ఇవ్వాలంటే రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు కి ఫిర్యాదు అందినట్లు సమాచారం. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.లక్ష చెల్లించేందుకు ఫిర్యాదుదారు అంగీకరించినట్లు తెలుస్తోంది.సోమవారం (అక్టోబర్ 05) రూ.లక్షను హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుకు అందించగా, ఆయన ఆ మొత్తాన్ని డ్రైవర్ కృష్ణయ్యకు ఇచ్చినట్లు సమాచారం. కృష్ణయ్య డబ్బులను తీసుకుని కారులో పెట్టేందుకు వెళ్తుండగా అధికారులు పట్టుకున్నారు. అనంతరం స్వర్ణకుమారితో పాటు హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావును కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

లంచం డిమాండ్కు సంబంధించిన వీడియో ఆధారాలు కూడా ఏసీబీఅధికారుల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శివరాంపల్లి కార్యాలయంలో అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు, కేసుకు సంబంధించిన అధికారిక సమాచారం ఏసీబీ దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు

⏭ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

టీ మీడియా, అక్టోబర్ 5, ఖమ్మం:

ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రజల అర్జీలను స్వీకరించారు.తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర తనకు పంచాయతీ నుంచి 17 లక్షల 3 వేల 450 రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని వీటిని త్వరగా చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ పరిశీలించి అక్టోబర్ 10 నాటికి విచారణ నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు



చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన బోడ యమున తాను బీటెక్ పూర్తి చేశానని, కుటుంబ పరిస్థితుల కారణంగా తనకు ఖమ్మం జిల్లాలో లేదా సమీప ప్రాంతాలలో ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మామిడాల అనసూర్య తన కోడలు నుంచి జీవనభృతి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

గంజాయి కేసులో ముగ్గురు కు జైలుశిక్ష

⏭ రూ.10,000/- జరిమానా విధించిన కోర్టు

టీ మీడియా ,అక్టోబర్ 5, ఖమ్మం :

గంజాయి విక్రయిస్తూ వినియోగిస్తూ పట్టుబడిన ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ.10వేల జరిమానాను విధిస్తూ ఖమ్మం ఎక్సైజ్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. ఈ మేరకు నిందితుల వివరాలను పట్టణ సీఐ దోమల రమేష్ వెల్లడించారు. మధిర పట్టణానికి చెందిన నిందితులు నిషేధిత గంజాయిని విక్రయించడంతోపాటు వినియోగిస్తున్న క్రమంలో వారిని గుర్తించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరచడం జరిగిందని తెలిపారు. విచారణ అనంతరం సోమవారం నిందితులైన పట్టణంలోని రామాలయం రోడ్ లో నివాసం ఉంటూ పండ్ల వ్యాపారం చేసుకునేవంశీ,బాలికల పాఠశాల ప్రాంతానికి చెంది ఫ్లెక్సీ కార్మికునిగా పనిచేస్తున్న తమ్మిశెట్టి కిరణ్ (19) ఆజాద్ రోడ్డు ప్రాంతానికి చెంది పెయింటింగ్ వర్క్ చేస్తున్న రెంటపల్లి మహేష్ ఆనంద్,(20) ఉన్నట్లు సిఐ దోమల రమేష్ తెలిపారు.

కలెక్టర్ దిగ్బంధం చేసిన ఆశ వర్కర్స్

టీ మీడియా ,అక్టోబర్ 5 ,ఆత్మకూర్:

వనపర్తి జిల్లా ప్రతినిధి : వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని మరికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయాన్ని దిగబ్బందించడం జరిగింది. రెండు గంటల పాటు కలెక్టర్ కార్యాలయం రాకపోకలు నిలిపివేయబడ్డాయి అనంతరం ఈ ధర్నా ఉద్దేశించి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఉన్నటువంటి ఆశల సమస్యలను పరిష్కరించాలని స్థానికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటూ విధులు నిర్వహించవలసి వస్తుందని అన్నారు .ఆశాలపై అధికారులు ఏఎంసీ టార్గెట్ల పేరుతో ఆశలను వేధించడం ఈ మధ్యకాలంలో అధికారులకు అలవాటైందని విమర్శించారు ఎన్నీడిల పేరుతో ఆశా వర్కర్లని వారికి సంబంధంలేని పనిలో జోక్యం చేసుకోమని అధికారులు చెప్పడం తోటి ఆశ వర్కర్ల పని భారం పెరిగిపోతుందని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకి వనపర్తి జిల్లా డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్ వచ్చి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తీసుకున్నారు. అనంతరం డిఎంహెచ్వో భాస్కర్



నాయక్ మాట్లాడుతూ వెయ్యి మంది పాపులేషన్ ఉన్న ఆశలు ఒకటి లేదా రెండు ఏ ఎన్ సిలను ఇవ్వాలని లేకపోయినా మేము పారితోషికం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. స్కూటం డబ్బాలని ఆశ వర్కర్లు ఎవరు మోయొద్దని గ్రామాలలో టీబి క్యాంపులను మేమే ఏర్పాటు చేస్తామని హామీని ఇచ్చారు. మెడిసిన్ ని నేరుగా పిహెచ్సి లకి కాకుండా సబ్ సెంటర్లకే పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్వో భాస్కర్ నాయక్ తెలిపారు. ఏఎన్ఎంలు ప్రజా ప్రతినిధులు ఎవరన్నా ఆశా వర్కర్లని ఇబ్బందులకు గురి చేస్తుంటే రోజు సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నన్ను నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని, అలాంటి వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని డిఎంహెచ్వో భాస్కర్ నాయక్ కి ఇవ్వడం జరిగింది. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని ఆశ వర్కర్లు విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ .ఎన్. రమేష్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె. సునీత, బుచ్చమ్మ, సిఐటియులి జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్, జిల్లా ఉపాధ్యక్షులు . రాజు, జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శాంతమ్మ, అరుణ, శ్యామల, ఇందిరా, అనసూయ, రాణి, నిర్మల, మాధవి, సంతోష, అనిత, జ్యోతి, చెన్నమ్మ, తార, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ప్రాణాలతో చెలగాటం

⏭ ప్రమాదకరంగా హ్యాండ్ వాష్

టీ మీడియా ,అక్టోబర్ 5, ఆళ్లపల్లి :

మర్కోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భద్రత గాల్లో దీపం.. అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థుల మండిపాటు!పాఠశాల అంటే పిల్లలకు విజ్ఞానంతో పాటు పూర్తి భద్రత లభించాల్సిన ప్రదేశం. కానీ మర్కోడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మాత్రం చిన్నపిల్లల భద్రత తీవ్ర ప్రశ్నార్థకంగా మారింది. మధ్యాహ్న భోజనం (మిడ్ డే మిల్స్) పూర్తయిన తర్వాత చేతులు, తిన్న ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ బేసిన్ టాప్‌లు (నీటి కుళాయిలు) పిల్లల ఎత్తుకు తగినట్లుగా లేకపోవడంతో విద్యార్థులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ఇబ్బందులు పడుతున్నారు.

ఎత్తైన సిమెంట్ ప్లాట్‌ఫామ్

?ఈ పాఠశాలలో ఐదో తరగతి లోపు చదివే చిన్నపిల్లలు చేతులు కడుక్కోవడం కోసం ఎత్తైన సిమెంట్ ప్లాట్‌ఫామ్ గోడలపైకి ఎక్కి ప్రమాదకరమైన రీతిలో కూర్చోవాల్సి వస్తోంది.



నీటి కుళాయిలు చాలా ఎత్తులో నిర్మించడం వల్ల, కింద నేలపై నిలబడితే పిల్లలకు కుళాయిలు అందుబాటులోకి రావడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితులలో చిన్నారి విద్యార్థులు ఆ ఎత్తైన గట్లపైకి ఎక్కి మరీ చేతులు, ప్లేట్లు కడుక్కుంటున్నారు. ?హ్యాండ్ వాష్ ఏరియాలో టైల్స్ సిమెంట్ నిర్మాణాలు ఎల్లప్పుడూ తడిగా ఉంటాయి. దీనికి తోడు నాచు పడి ఉంటే చిన్నపిల్లలు జారి కింద పడే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రమాదవశాత్తు ఏ చిన్నారి అయినా జారిపడితే తలకు తీవ్ర గాయాలు కావడం, నడుము దెబ్బతినడం లేదా కాళ్లు, చేతులు విరిగే ప్రమాదం ఉందని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి

ఏదైనా అవాంఛనీయ సంఘటన లేదా పెద్ద ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాఠశాల యాజమాన్యం తక్షణమే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు?పాఠశాలలో చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి పరిస్థితులపై అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పాఠశాల కమిటీ, గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

పదేళ్ల శివాలయ భూ వివాదానికి తెర

⏭ఇరుపక్షాల అంగీకారంతో సయోధ్య

⏭ ఆలయానికే 11 కుంటల భూమి

⏭ హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు

టీ మీడియా,అక్టోబర్05,సింగరేణి(కారేపల్లి):

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయానికి సంబంధించిన భూ వివాదానికి ఎట్టకేలకు తెరపడింది.సుమారు పదేళ్లుగా కొనసాగుతున్న వివాదం సోమవారం ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో పరిష్కారమైంది.శివాలయానికి సంబంధించిన 11 కుంటల భూమి ఆలయానికే చెందాలని గ్రామస్థులు గతంలో పలుమార్లు ఆందోళనలు నిర్వహించారు.ఈ క్రమంలో కొందరు గ్రామస్థులపై కేసులు నమోదైనప్పటికీ ఆలయ భూమి పరిరక్షణ కోసం తమ ప్రయత్నాలను




కొనసాగించారు.తాజాగా శివాలయాన్ని ఆనుకుని ఉన్న భూమి యజమానులు ఆలయానికి సంబంధించిన 11 కుంటల భూమి విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అంగీకరించి పరస్పర ఒప్పందానికి వచ్చారు.దీంతో దశాబ్దకాలంగా కొనసాగుతున్న వివాదం ముగిసినట్లైంది.సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,ఆదెర్ల రాములు,తొగరు శ్రీను,గ్రామస్థులు రామకృష్ణ, వాసు,ఇమ్మడి సీతారాములు,కోట అనిల్,వీరయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను వణికిస్తున్న విష జ్వరాలు

⏭సీపీఎం జిల్లా కమిట సభ్యుడు కొండబోయిన

టీ మీడియా,అక్టోబర్05,సింగరేణి(కారేపల్లి):

డెంగ్యూ,మలేరియా,వైరల్ జ్వరాల విజృంభణతో పల్లెల్లో ప్రజలు మంచాన పడుతున్నారని,ప్రభుత్వం గ్రామగ్రామాన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారం కారేపల్లిలో షేక్ బందే అలీ అధ్యక్షతన జరిగిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో జ్వరాలు పెరుగుతున్నాయని,కొన్ని కుటుంబాల్లో ఇద్దరు,ముగ్గురు సైతం జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు.ఏజెన్సీ,మారుమూల గ్రామాల్లో మొబైల్ వైద్య వాహనాల ద్వారా



ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు,మందులు అందించాలని కోరారు.పీహెచ్సీ,పల్లె దవాఖానాల్లో వైద్యులు,అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని,గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు దోమల నివారణ మందు పిచికారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తలారి దేవప్రకాష్,అన్నవరపు కృష్ణ,కొండబోయిన ఉమావతి,ముండ్ల ఏకాంబరం,ముక్క సీతారాములు,ఎస్కె మహమ్మద్ పాషా,పాసిని నాగేశ్వరరావు,ఇల్లంగి పిచ్చయ్య,కరికపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో వైద్యుల నిర్లక్ష్యం...



⏭ ఎడమ కి బదులు కుడి కంటికి సర్జరీ

టీ మీడియా, అక్టోబర్ 5, రాజన్న సిరిసిల్ల :


రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లో వైద్యుల నిర్లక్ష్యం బయటపడిందంటూ బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.ఎంకమ్మ అనే మహిళకు ఎడమ కంటికి ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు అన్ని పరీక్షలు చేసి చెప్పారు. కానీ ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకు వచ్చాక చూస్తే కుడి కంటికి సర్జరీ చేసినట్లు తేలడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.ఏ కంటికి ఆపరేషన్ చేయాలో ముందే నిర్ధారించిన తర్వాత కూడా ఇలాంటి పొరపాటు ఎలా జరిగిందని, సర్జరీకి ముందు వైద్య బృందం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుందని బాధితులు ప్రశ్నిస్తున్నారు.తమకు జరిగిన నష్టంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబం, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

దొంగ పాసుపుస్తకంతో బ్యాంక్ మోసం

⏭ చేసిన వ్యక్తిపై మేనేజర్ పిర్యాదు

టీ మీడియా, అక్టోబర్ 5, తల్లాడ :

మండలంనివాసి వాడవల్లి నాగేశ్వరరావు గోపాల పేట రెవిన్యూ పరిధిలో సర్వే సంబర్ 149/ఊ /28 లో 2=360 కుంటలు సాగు భూమి ఉంది అంటూ, లేని భూమిని ఉన్నట్లుగా చూపించి (టి జి బి) ఖాథా నంబర్ =73164860773 ద్వారా 1,50,000 ఒక లక్ష యాభై వేలు ఋణం గతశీ పొంది బ్యాంక్ ఆదికారులను బురిడీ కొట్టించారూ పలు మార్లు, స్వయంగా ,మధిర కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగింది.నాగేశ్వరరావు స్పందించలేదు, నాకు భూమి ఉంది, నేనూ సాగులో ఉన్నాను నేనూ ఉత్తమ రైతును అంటూ భుఖాయిస్తూ ప్రభుత్వ ప్రజల బ్యాంక్ సొత్తు స్వాహా చేశారు, అంటూ స్థానిక రెవిన్యూ అధికారికి రెవిన్యూ రికవరీ యాక్ట్ ద్వారా అక్రమంగా పొందిన ఋణం కట్టించి శాఖా పరంగా, చట్ట పరంగా క్రిమినల్ చెర్యలు తీసుకుని పోల?స్ కేసులు నమోదు



చేయండి అంటూ, ఖమ్మం లీడ్ బ్యాంకు మేనేజర్ మరియు కొత్తగూడెం రివిజినల్ మేనేజర్ ఆదేశానుసారం స్థానిక యమ్ అర్ ఒ ఫిర్యాదు చేసిన బ్రాంచ్ మేనేజర్ వీరన్న.


కార్మిక పక్షపాతి కాక సేవలు చిరస్మరణీయం



టీ మీడియా, అక్టోబర్ 05, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సోమవారం స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతిని ఆర్కేపిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూపర్ బజార్ లోని పార్టీ కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు, పేదల సంక్షేమం కోసం కాకా చేసిన పోరాటం, విద్యారంగంలో ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ కొనసాగిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంతెన మల్లమ్మ, దాముఖ శిరీష, గుర్రం శ్రీనివాస్, పల్లె శ్రీదేవి, నాయకులు పల్లె రాజు, చంద్రగిరి శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక



టీ మీడియా ,అక్టోబర్ 5, కూసుమంచి:

కూసుమంచి మండలం లోక్యతండాలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భూక్య నాగరాజు తో పాటు పలువురు సోమవారం బి అర్ ఎస్ లో చేరారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని సాధారశీగా ఆహ్వానించారు. పార్టీని నమ్ముకొని, క్రమశిక్షణతో, పార్టీ బలోపేతంకి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తాత మధుసూదన్, కందాల ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, జిల్లా పార్టీ నాయకులు తరపున బాలాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సిబ్బంది



● సేవలు అభినందనీయం

టీ మీడియా ,అక్టోబర్ 5, కూసుమంచి :

సేవ సంకల్ప్ అభియాన్ లో భాగంగా అంగన్ మిలన్ – సేవా కార్యక్రమం సోమవారం కూసుమంచి మండల కేంద్రములో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి ఉపాధ్యాయులు, వర్కర్లను వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా స్థానిక అంగన్వాడి ఉపాధ్యాయురాలు దామళ్ళ లక్ష్మికాంతమ్మ, వర్కర్లను ఈ సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు, కూసుమంచి గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు గుండ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు సన్మానించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు,బాలింతలకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేఖ సత్యనారాయణ యాదవ్ ఉపాధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు స్థానిక అవార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ ఆడెపు శివ, బద్దం వెంకటరెడ్డి,దాసరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు,

ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలి -వాసం శ్రీకాంత్



టీ మీడియా అక్టోబర్ 05 ఆళ్లపల్లి

ఓటర్ల ప్రత్యేక సాంద్ర పునఃపరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగిస్తోందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పద్ధతి కాదని తీవ్రంగా మండిపడ్డారు. మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన సమావేశంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ మాట్లాడరు.

8న 'సేవ్ డెమోక్రసీ మార్చ్'

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ నెల 8వ తేదీన (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో "సేవ్ డెమోక్రసీ మార్చ్" కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి అఖిలపక్ష ప్రముఖ నాయకులు హాజరవుతారని తెలిపారు.?ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య, మార్కోడు సర్పంచ్ సుతారి రమాదేవి, రామంజి గూడెం సర్పంచ్ మోకాళ్ళ శేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ముందుకు సాగాలి



● డీఎఫ్ఓ రవీంద్రనాథ్‌రెడ్డి

టీ.మీడియా,అక్టోబర్5,చింతూరు:

విద్యార్థులు చిన్న వయసు నుంచే తమ భవిష్యత్తుకు ఓ లక్ష్యాన్ని పెట్టుకుని, దాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడాలని చింతూరు డీఎఫ్ఓ రవీంద్రనాథ్‌రెడ్డి సూచించారు.చింతూరులోని శ్రీ భాస్కర విద్యానికేతన్‌లో నిర్వహించిన మోటివేషన్ క్లాస్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ఇప్పటి నుంచే చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.లక్ష్యాన్ని పక్కన పెట్టకుండా పట్టుదలతో చదువుతూ ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిరసాని వేణుగోపాల్‌రావు, ప్రిన్సిపాల్ వి. రాంబాబు, ఏ .సి .ఓ చిరసాని త్రివేణ , ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘంలో ప్రాతినిధ్యం కల్పించాలి

టీ మీడియా, అక్టోబర్ 5 ,కూసుమంచి:

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న సిపిఎస్ ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, వారి సమస్యలను సంఘం వేదికగాసమర్థవంతంగాప్రస్తావించేందుకు పి ఆర్ టి యు లో సి.పి.ఎస్ ఉపాధ్యాయులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని పి ఆర్ టి యు సి పి ఎస్ ఉపాధ్యాయుల బృందం కోరింది. ఈ మేరకు సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్,రాష్ట్ర సంఘ నాయకత్వానికి వినతిపత్రం సమర్పించారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణతో పాటు సిపిఎస్ ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రత్యేక సమస్యలకు సంఘం ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు, తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, వైరా మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, పి ఆర్ టి యు బాధ్యులు బత్తుల ఉపేందర్, ముత్యాల ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

● ప్రతిభ చూపిన హెచ్ఎంలను సత్కరించిన ఎమ్మెల్యే

టీ మీడియా, అక్టోబర్ 5, దమ్మపేట:

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గంలో గత విద్యాసంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. గండుగులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎంలకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి, అంకితభావం ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు



సాధిస్తున్నారని, ఇందుకు ఉపాధ్యాయుల కృషే ప్రధాన కారణమని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యకు, విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు తన వంతు సహకారం అందిస్తున్నానని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని తెలిపారు. గత విద్యాసంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలలకు మంచి పేరు తీసుకువచ్చిన ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దమ్మపేట ఎంఈఓ జగపతిరావు, ములకలపల్లి ఎంఈఓ సత్యనారాయణ, అశ్వారావుపేట ఎంఈఓ ప్రసాద్‌రావు, చంద్రుగొండ ఎంఈఓ సూరయ్య, మాజీ ఎంఈఓ కీసరి లక్ష్మీతో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

టీ.మీడియా,అక్టోబర్5,చింతూరు:

పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో ముంపుకు గురవుతున్న విలీన మండలాల నిర్వాసితులకు ఖచ్చితమైన పునరావాసం ప్యాకేజీ ప్రభుత్వం వెంటనే కల్పించాలని, ఇదే క్రమంలో ఆదివాసీలు పూర్వం నుండి సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు అందజేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస్ సోమవారం జరిగిన బైక్ ర్యాలీ చివరి రోజు ఆందోళన కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆదివాసీలకు పోటు భూములకు పట్టాలు ఐదు ఎకరాలకు గాను 10 ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడిచి ఆదివాసీలకు తీవ్రని నష్టం చేస్తున్నారని అన్నారు. వెలుగొండలో జరిగిన ఉద్యమ పోరాటమే ఇక్కడ కూడా జరుగుతుందని పునరావాసం ఇవ్వకుండా పోలవరం ఎలా కడతారో తాము నిర్వాసిత ప్రజా ప్రజానీకంతో పోలవరం ప్రారంభోత్సవాన్ని



కూడా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మరో మన్యం పోరాటానికి సిద్ధం

పోడు భూములు పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే మరో మన్యం పోరాటానికి సిద్ధం అవుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోపల ఐటిడిఏ ముందు జరిగిన ఆందోళన కార్యక్రమంలో అన్నారు.ఈ కార్యక్రమంలో బైక్ ర్యాలీ రథ సారధి .. సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు. లోకనాదం..జిల్లా కార్యదర్శి.. బొప్పెనా కిరణ్.గిరిజన సంగం రాష్ట్ర ఆడుక్షులు లోతరామారావు.

జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు. సున్నం రాజులు, మడకం నాగమణి, పల్లపు వెంకట్.జిల్లాకమిటీ సభ్యులు సీసం సురేష్. పులి సంతోష్ కుమార్, సోయం చిన్నాబు, చింతూరు మండల కార్యదర్శి వర్గ సభ్యులు. మొట్టుమ్ రాజయ్యూరం పిడగయ్య.కలుమూల మల్లేష్.కారం నాగేష్.పాల్గొన్నారు

మంచితనానికి మారుపేరు మదర్ సాబ్

● షేక్ మక్బుల్

టీ మీడియా, అక్టోబర్ 5, ఖమ్మం:

మంచితనానికి మారుపేరుగా నిలిచిన మాజీ తెలుగుదేశం పార్టీ నాయకుడు మదర్ సాబ్ 10వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఖమ్మంలోని దుర్గాభవాని వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు మదర్ సాబ్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఖమ్మం మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బుల్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజాప్రతినిధులు ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నామని, అయితే మదర్ సాబ్ మాత్రం నీతి, నిజాయితీలకు కట్టుబడి భిన్నమైన రాజకీయాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రజాసేవలో ఎక్కడా



అవినీతి మచ్చలేని వ్యక్తిగా ఆయన పేరు సంపాదించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్ సాబ్ సోదరులు మహ్మద్ జాన్, హుస్సేన్ సాబ్, ఉస్మాన్ సాబ్, లీయాఖత్ అలీతో పాటు టీఆర్ఎస్ నాయకులు ఎస్కే లాల్, మహ్మద్ ఇలియాస్ పాషా, మునాఫ్, రేషన్ షాప్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్ జానీమియా, కుటుంబ సభ్యులు జాకీర్, మజహర్, షేక్ రఫీ, జావిద్, కరీముల్లా, మురళి, మహ్మద్ వహబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు వినతుల పరంపర

● పరిష్కారానికి సానుకూలంగా స్పందన

టీ మీడియా, అక్టోబర్ 5, దమ్మపేట :

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన సీనియర్ నాయకులు, తుమ్మల అభిమానులు పలువురు సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెండు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి తమ సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే



ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తెలిపారుమంత్రి తుమ్మలను కలిసిన వారిలో కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు ఉన్నారు.